www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 5 అక్టోబర్ 2025 | 5 | కాకినాడ

ఎటపాక నవోదయకు లింగంపర్తి విద్యార్థి ఎంపిక

నియామక పత్రాన్ని అందిస్తున్న ఎంఇఒ

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఎటపాక నవోదయ పాఠశాలకు మండలంలోని లింగంపర్తి సత్రంపంపు ప్రాథమిక పాఠశాల విద్యార్థి మారుకుర్తి లక్ష్మీప్రసన్న ఎంపికైనట్లు ఎంఇఒ బి.అబ్బాయి తెలిపారు. శనివారం మండల విద్యా శాఖ కార్యాలయం వద్ద ఎంపికైన లక్ష్మీప్రసన్నకు నియామక పత్రాన్ని ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-2 కారు వరలక్ష్మి, పాఠశాల హెచ్‌ఎం ఎంవివిఎస్.గిరీశ్వరరావు, ఉపాధ్యాయులు ఒ.రాజు, తాతారావు, ఎన్.రాజు, రవి, పద్మ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆగని గంజాయి

- -విచ్చలవిడిగా రవాణా
- -రెచ్చిపోతున్న మాఫియా
- -ఇటీవల పట్టుబడ్డ 383 కేజీల గంజాయి
- -పెడద్రోవ పడుతున్న యువత

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

గంజాయి జోరు ఆగడం లేదు. ఎక్కడ చూసినా గంజాయి రవాణా, విక్రయాలు, కొనుగోళ్లు యథేచ్ఛగా సాగిపోతున్నాయి. పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నప్పటికీ మాఫియా ఆగడం లేదు. గంజాయి జోరు పునరావృతం అవుతూనే ఉంది. ఇటీవల భారీగా పోలీసులకు గంజాయి పట్టుబడింది. 383 కేజీల గంజాయిని వెంటపడి సినీ పక్కిలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురుని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. గత నెల 25న గంజాయి తరలిస్తున్న వాహనం పెద్దాపురం శివార్లలో పసిగట్టారు. తరలిస్తున్న గంజాయిని వారి నుంచి స్వాధీనం చేసుకుని కిర్లంపూడి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. అదే రోజు జొన్నాడ టోల్ ప్లాజా వద్ద జరిగిన ఘటనలో భీమునిపట్నం పోలీస్‌స్టేషన్ కేసు నమోదు చేశారు. రాజస్థాన్‌కు చెందిన ఇద్దరు మహిళలు, ఒక పురుషుడు ఈ కేసులో నిందితులుగా ఉన్నారు. విశాఖపట్నం, తూర్పుగోదావరి ఈగల్ టీం సహకారంతో పెద్దాపురం సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఈ కేసును చేదించడంతో ఎస్‌పి బిందు మాధవ్ కృషి చేసిన పోలీసు సిబ్బందిని అభినందించారు. గంజాయి అమ్మకుందారులకు ఈ సందర్భంగా ఎస్‌పి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. అయినా కొందరి పెద్దల సహకారంతో గంజాయి మాఫియా దందాను కొనసాగిస్తూనే ఉంది.

చాపకింద నీరులా...

పెద్దఎత్తున యువత గంజాయికి అలవాటు పడుతోంది. మత్తుకి బానిసైన యువతను లక్ష్యంగా చేసుకుని గంజాయి మాఫియా గుట్టుగా చాప కింద నీరులా గంజాయి విక్రయాలు జరుపుతోంది. కొందరు రాజకీయ నేతల అండదండలు వీరికి దండీగా ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు అధికారుల నిర్లక్ష్య వైఖరి సైతం మాఫియా కారణమవుతుంది. సిగరెట్లు, మద్యం తాగడం ఓ ఫ్యాషన్‌గా భావించిన కొందరు ప్రస్తుతం గంజాయిని మత్తుగా ఎంజాయ్ చేస్తున్నారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతాలే కాకుండా పట్టణ కేంద్రాల్లోనూ ఇటీవల గంజాయి అమ్మకాలు విచ్చలవిడిగా జరిగిపోతున్నాయి. జిల్లా కేంద్రంలోనే ఈ సంస్కృతి చాపకింద నీరులా సాగిపోతుంది. ఇందుకోసం కొన్ని ప్రాంతాలు అడ్డాలుగా మారాయి. ఈ ఏడాది జులైలో కాకినాడ మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 4 కేజీల గంజాయ్‌ని ఐదుగురు వ్యక్తులు విక్రయించేందుకు అనువుగా పొట్లాలు చుడుతుండగా పోలీసులు వారిని రైడ్ చేసి పట్టుకున్నారు. అంతకుముందు జూన్ నెలలో ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి తరలిస్తున్న నలుగురిని అరెస్టు చేశారు. ఇలా జిల్లా కేంద్రం కాకినాడలో వెలుగులోకి వస్తున్న ఘటనలు కొన్ని మాత్రమే. అయితే అనేక చోట్ల గంజాయి విక్రయాల వ్యవహారం బయటకు తెలియడం లేదు. పాన్ షాపులు, మారుమూర ప్రాంతాల్లో ఉన్న కొన్ని దుకాణాల్లో యథేచ్ఛగా గంజాయి, గుట్కా, ఇతర మత్తు పదార్థాల విక్రయాలు గుట్టు చప్పుడు కాకుండా సాగుతున్నాయి. అయితే పోలీసులకు సమాచారం అందుతున్నప్పటికీ అమ్మకందారులు ముందస్తుగా జాగ్రత్తలు పడుతున్నారు.

ఇటీవల స్వాధీనం చేసుకున్న గంజాయి(ఫైల్ ఫొటో)

అనేక కేసులు

జిల్లాలో ఎంజాయ్ విక్రయాలపై పోలీసులు తరచు ఉక్కు పాదం మోపుతున్నారు. అయినా ఈ వ్యవహారం ఆగడం లేదు. జిల్లాలో 2020లో 46 కేసుల్లో 120 మందిని అరెస్టు చేసి రూ.1.7 కోట్ల విలువైన 4,822 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. 44 వాహనాలను సీజ్ చేశారు. 2021లో 63 కేసుల్లో 194 మందిని అరెస్టు చేసి రూ.6.96 కోట్ల విలువైన 15,726 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. 62 వాహనాలను సీజ్ చేశారు. 2022లో 34 కేసుల్లో 94 మందిని అరెస్టు చేసి రూ.1.67 కోట్ల విలువైన 6,686 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. 33 వాహనాలను సీజ్ చేశారు. ఇలా ప్రతి సంవత్సరం కేసులు, అరెస్టులు, గంజాయి స్వాధీనం జరుగుతున్నా గంజాయి రవాణా పునరావృతం అవుతూనే ఉంది.

ఏజెన్సీ ప్రాంతాల్లో సాగు

విశాఖ, ఒడిశా ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి విచ్చలవిడిగా సాగవుతోంది. ఆయా ప్రాంతాల నుంచి జిల్లాలోకి గంజాయి రవాణా అవుతున్నట్లు పోలీసులు గుర్తిస్తున్నారు. పలువురిని అరెస్టులు చేస్తున్నారు. నిత్యం వివిధ ప్రాంతాల నుంచి రైలు, బస్సుమార్గం, వ్యాన్లు, ఆటోలు, జీప్సీల ద్వారా దిగుమతి జరుగుతోంది. జిల్లాలో కళాశాలల విద్యార్థులు, ఏ పని లేకుండా తిరుగుతున్నవారే టార్గెట్ చేసుకుని గంజాయి అక్రమ వ్యాపారం సాగిస్తున్నారు. వారికి మత్తు పదార్థాలను అలవాటు చేసి రూ.వేలల్లో సొమ్ములు దండుకుంటున్నారు. రకరకాల వ్యక్తులు ప్రయాణికుల్లా వచ్చి కొన్ని ముఖ్యమైన రైల్వేస్టేషన్లకు గంజాయి చేరుస్తున్నారు. ఎక్కువ కేసుల్లో పాత నేరస్తులే పట్టుబడుతుండడం విశేషం. అత్యంత సమస్యాత్మక, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రదేశాల్లో అసాంఘిక శక్తులను పట్టుకునేందుకు ఆర్‌టిసి కాంప్లెక్స్, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో కొంతమంది యువతను, నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తులకు, అసాంఘిక శక్తులను గుర్తించి విసిబుల్ పోలీసింగ్‌లో భాగంగా కౌన్సిలింగ్ చేసి, తనిఖీల అనంతరం అందరినీ హెచ్చరిస్తున్నారు. ఇటీవల డ్రోన్ కెమెరాలతో సమస్యాత్మక ప్రాంతాలలో పోలీసులు నిఘా పెట్టి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని హెచ్చరిస్తున్నారు. అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అయినా గంజాయి, ఇతర మత్తు పదార్థాల రవాణా తగ్గుముఖం పట్టడం లేదని చెప్పక తప్పని పరిస్థితి నేడు జిల్లాలో నెలకుంది.

ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతను సత్కరిస్తున్న యుటిఎఫ్ నేతలు

ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని జిల్లా, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను అందుకున్న వారిని యుటిఎఫ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ సిహెచ్.రవికుమార్‌వర్మ మాట్లాడుతూ సమాజంలో ఎంతో పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తికి మరింత వన్నె తెచ్చేలా సేవా అవార్డులు పొందిన ఉపాధ్యాయులను గౌరవించుకోవడం మనందరి బాధ్యతన్నారు. ఎంఇఒ బి.అబ్బాయి మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయులకు ఉన్న గౌరవం ఎనలేనిదన్నారు. అనంతరం అవార్డు గ్రహీతలు ఏలేశ్వరం ప్రాజెక్ట్ ఏరియా పాఠశాల హెచ్‌ఎం కె.వీర్రాజు, ప్రభుత్వ హైస్కూల్ హెచ్‌ఎం ఎన్.లక్ష్మీతులసి, మండల ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీతలు ఎస్.గణపతిరావు, ఎస్.రాజశేఖర్, కె.ప్రభాకరరావు, ఎ.నాగసుజాత, ఎస్‌వివి.సత్యనారాయణ, టి.మురళీకృష్ణలను యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు జట్ల సోమరాజు, మండల గౌరవ అధ్యక్షుడు జి.సుందర్‌రావు, అసోసియేట్ అధ్యక్షుడు బి.రాంబాబు, ఎన్.నాగమణి, ప్రధాన కార్యదర్శి కె.రవి, కార్యదర్శులు ఒ.రాజు, గిరి, దొర, ఎన్.రాజు, జె.అప్పారావు, కె.దేవదేవి, కె.భాగ్యజ్యోతి, ఎం.శ్రీను, ఆర్.నాగేంద్ర పాల్గొన్నారు.

రెజ్లింగ్‌కు వేట్లపాలెం విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - సామర్లకోట

రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు వేట్లపాలెం జడ్‌పి ఉన్నత పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల హెచ్‌ఎం అనురాధ శనివారం తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ సంఘం ఆధ్వర్యంలో కాకినాడ డిఎస్‌ఎ గ్రౌండ్స్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి రెజ్లింగ్ పోటీల్లో తమ పాఠశాలకు చెందిన ఎ.శ్రీధర్ (55 కేజీల విభాగం), కె.గౌతమ్ (80 కేజీల విభాగం), కె.ప్రవీణ్ (52 కేజీల విభాగం), డి.హారికశ్రీ (65 కేజీల విభాగం), డి.సింధూష (62 కేజీల విభాగం)లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవడం సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన పిఇటిలు యార్లగడ్డ బంగార్రాజు, ఎండి.ఇబ్రహీంలను ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, హెచ్‌ఎం అనురాధ, ఎస్‌ఎంసి ఛైర్మన్ శివ, సర్పంచ్ ఎస్.వెంకటలక్ష్మి, ఉప సర్పంచ్ గోలి శ్రీరామ్, మాజీ ఎంపిపి కొండపల్లి కృష్ణమూర్తి, టిడిపి నాయకులు గుమ్మల్ల రామకృష్ణ, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

లబ్ధిదారులతో మాట్లాడుతున్నకార్యదర్శి

ఇందిరమ్మ గృహ లబ్ధిదారుల ధర్నా

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు 72 మందికి యాజమాన్య పట్టాలు అందించాలని కోరుతూ చీడిగ గ్రామ సభలో శనివారం ధర్నా జరిగింది. నాటి టిడిపి పాలనలో ఎటువంటి చెల్లింపులు చేయనవసరం లేదని చెప్పి ఏళ్లు గడుస్తున్నా నేటికీ లబ్ధిదారులకు న్యాయం జరగలేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శి బెబ్బులి గోవిందరాజులు, గ్రామ నాయకులు మహేష్ లబ్ధిదారులతో చర్చించారు. ఈ నెల 13న జరిగే గ్రామ సభకు ఎంఎల్‌ఎ పంతం నానాజీ వస్తారని, ఆయన సమక్షంలో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ ధర్నాకు సిపిఎం నాయకులు పెద్దింశెట్టి రామకృష్ణ, అనపర్తి ఏడుకొండలు నాయకత్వం వహించారు.

ప్రజాభిప్రాయ సేకరణ

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని ఎస్ పైడిపాల గ్రామంలో చోడే సురేష్ రోడ్డు మెటీరియల్ క్వారీ నిర్వహణకు దరఖాస్తు చేసుకున్నారు. దీనిపై శనివారం ఆర్‌డిఒ శ్రీరమణి గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. రూ.20 లక్షలతో మౌలిక సదుపాయాలను కల్పిస్తామని నిర్వాహకులు స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం ఘనంగా జరిగింది. ఏలేశ్వరంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి నారాయణతోపాటు, ఎంపిలు, ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు కృతజ్ఞతా ర్యాలీలు నిర్వహించారు. ప్రధానమంత్రి మోడీ, సిఎం చంద్రబాబు, డిసిఎం పవన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

ఏలేశ్వరం రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన సాగిస్తుందని జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులూరి నారాయణ అన్నారు. శనివారం ఏలేశ్వరంలో కలెక్టర్ షాన్‌మోహన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలుతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. ప్రతిపక్షాలు నిర్మాణాత్మక విమర్శలు చేయ తలుసుకుంటే అసెంబ్లీ సాక్షిగా సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు మూడు లక్షల మందికి ఆటో సేవ పథకం కింద రూ.15 వేలు చొప్పున జమ చేశామన్నారు. విజినరీ ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని వైసిపి ఏదో విధంగా అడ్డుకోవాలని కుట్రలు పన్నుతుందని ఆరోపించారు. కలెక్టర్ షాన్‌మోహన్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 14,214 మందికి ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని అందజేస్తున్నామన్నారు. ఎంఎల్‌ఎ వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ నియోజకవర్గంలో 1561 మందికి రూ.2.34 కోట్లను ప్రతి ఏడాది అందజేస్తామన్నారు. తొలుత లింగవరం కాలనీ నుంచి మండల పరిషత్ కార్యాలయం వరకూ ఆటో ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్, ఎంపి తంగేళ్ల ఉదయ్‌శ్రీనివాస్, ఎంఎల్‌సి పేరాబత్తుల రాజశేఖర్, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి, టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్, జడ్‌పి మాజీ ఛైర్మన్ తోట నవీన్ పాల్గొన్నారు. అనంతరం ఆటో డ్రైవర్లు చంద్రబాబు, పవన్ కల్యాణ్, మోడీ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మేడిశెట్టి సూర్యకిరణ్, జ్యోతుల పెద్దబాబు, పెంటకోట మోహన్, ఆలమండ చలమయ్య, బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, చిక్కాల రాజేశ్వరి పాల్గొన్నారు. **కాకినాడ** స్థానిక స్మార్ట్ సిటీ సమావేశం మందిరంలో కాకినాడ అర్బన్ నియోజకవర్గ ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం జరిగిది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా పాల్గొని మాట్లాడారు. కాకినాడ అర్బన్ నియోజకవర్గానికి సంబంధించి 1938 మంది ఆటో డ్రైవర్లకు రూ.2,90,70,000లను వారి బ్యాంకు అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ వనమాడి వెంకటేశ్వరరావు, సివిల్ సప్లై కార్పొరేషన్ ఛైర్మన్ తోటా సుధీర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ భావన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు మెగా చెక్‌ను అందజేశారు. తొలుత బాలాజీ చెరువు నుచి స్మార్ట్ సిటీ సమావేశ మందిరం వరకూ ఆటో ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ సుధాకర్, ఆర్‌టిఒ మురళీకృష్ణ, బాలత్రిపుర సుందరి దేవాలయ కమిటీ ఛైర్మన్ గ్రంధి బాబ్జి, సూపర్ మార్కెట్ ఛైర్మన్ ఆదినారాయణ, కూటమి పార్టీల నాయకులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. **జగ్గంపేట** స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆటో సేవలో కార్యక్రమం జరిగింది. నియోజకవర్గంలో 1688 మందికి రూ.2.52 కోట్ల సాయం మెగా చెక్‌ను టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆటో డ్రైవర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ పీడీ కె.సత్యనారాయణ, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎం.హరినాథ్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. **సామర్లకోట** పెద్దాపురం నియోజకవర్గంలో ఆటో డ్రైవర్లు కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక గడియార స్తంభం నుంచి పెద్దాపురం మరిడమ్మ ఆలయం సెంటర్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి ఛైర్మన్ తుమ్మ రామస్వామి పాల్గొన్నారు. ప్రధానమంత్రి మోడీ, సిఎం చంద్రబాబు, డిసిఎం పవన్ చిత్ర పటాలకు ఆటో డ్రైవర్లు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రాజా సూరిబాబురాజు, విత్తనాల వెంకటరమణ, బడుగు శ్రీకాంత్, కంటే జగదీష్‌మోహన్, సరోజ వాసు, అడబాల కుమారస్వామి, గుమ్మల్ల రామకష్ణ, సొసైటీ అధ్యక్షులు పైణ్ణి శ్రీనివాసరావు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. **కాకినాడ రూరల్** స్థానిక కాపు కల్యాణ మండపంలో ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం జరిగింది. ఆర్‌టిఒ కార్యాలయం నుంచి ఆటో డ్రైవర్లు కృతజ్ఞతా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంఎల్‌ఎ పంతం నానాజీ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.


ఏలేశ్వరంలో మెగా చెక్‌ను అందిస్తున్న మంత్రి నారాయణ

సామర్లకోటలో ర్యాలీలో ఎంఎల్‌ఎ చినరాజప్ప

కాకినాడ సభలో మాట్లాడుతున్న జెసి రాహుల్ మీనా

కాకినాడ రూరల్‌లో ఎంఎల్‌ఎ పంతం నానాజీ

కార్టూ'నిజం'



విద్యార్థి చదువుకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కరప

కరప గ్రామానికి చెందిన యశస్విని విజయదుర్గ చిన్న వయసులోనే తల్లి తండ్రులను కోల్పోయింది. ఆమె అమ్మమ్మ వద్ద నివసిస్తూ కరప హైస్కూల్‌లో 10వ తరగతి ఉత్తీర్ణత సాధించింది. ట్రిబుల్ ఐటీలో సీటు దక్కించుకుంది. తన నెలసరి ఖర్చుల నిమిత్తం అరిగేల వెంకటేశ్వరరావును అభ్యర్థించింది. దీంతో ఆయన రీవ్స్ రెస్టారెంట్ అధినేత రామ్‌వీర్‌కు విద్యార్థి ఆర్థిక ఇబ్బందిని వివరించారు. దీంతో ఆయన తన సతీమణి డాక్టర్ నైనా తమ కుమారుని మొదటి పుట్టినరోజు సందర్భంగా ఆ విద్యార్థికి ప్రతీ నెల రూ.3 వేలు చొప్పున ఆరేళ్లసాయం అందించేందుకు ముందుకు వచ్చినట్లు 10వ తరగతి పూర్వ విద్యార్థిల సంఘం నాయకులు తెలిపారు. విద్యార్థికి ఆర్థిక సాయం అందించేందుకు వచ్చిన రామ్‌వీర్ దంపతులకు సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థితో దాతలు రామ్‌వీర్ దంపతులు

నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలి

ప్రజాశక్తి - సామర్లకోట

చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవలంపేట గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహంపై పెట్రోల్ పోసి నిప్పు పెట్టిన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని బలుసుల పేట అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు, కౌన్సిలర్ నేతల హరిబాబు డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సిఎం ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో ఈ దుర్ఘటన జరగడం దురదృష్టకరమని అన్నారు. వెంటనే సంబంధిత సంఘటనపై దర్యాప్తు చేసి నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ముద్రగడ గిరిబాబు, ఇతరులు

డిజిటల్ బుక్‌తో తగిన గుణపాఠం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

వైసిపి నాయకులు, కార్యకర్తలను వేధింపులకు గురి చేస్తున్న వారికి డిజిటల్ బుక్‌తోనే తగిన గుణపాఠం చెబుతామని నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. శనివారం కిర్లంపూడిలోని ముద్రగడ పద్మనాభం స్వగృహంలో డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి శ్రేణులపై జరిగిన దాడులు, భూ సమస్యలను ఎప్పటికప్పుడు డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్‌లో నమోదు చేయాలని సూచించారు. వైసిపి అధికారంలోకి వచ్చిన మరుక్షణమే డిజిటల్ బుక్ ఆధారంగా అన్యాయంగా వ్యవహరించిన వారికి తగిన బుద్ధి చెప్పేందుకు వైసిపి అధినేత జగన్ ఈ విధానాన్ని తెరపైకి తెచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి అంగూరి లక్ష్మీశివకుమారి, జిల్లా ఉపాధ్యక్షులు బెహర దొరబాబు, జడ్‌పిటిసి బెహరా రాజేశ్వరి, మండల కన్వీనర్లు రామిశెట్టి నాని, చింతకాయల సత్యనారాయణ, నరాల శ్రీను, గొల్లపల్లి సురేష్ పాల్గొన్నారు.

వైద్యుల సమ్మెతో రోగులకు అవస్థలు

ప్రజాశక్తి - గండేపల్లి

స్థానిక పిహెచ్‌సి వైద్యులు గత మూడు రోజులుగా సమ్మెలో ఉండటంతో రోగులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆసుపత్రికి వస్తున్న రోగులకు వైద్య సేవలు అందడం లేదు. సిబ్బంది ప్రాథమిక వైద్య సేవలంది స్తున్నారు. శనివారం ఆసుపత్రికి వచ్చిన రోగులకు వైద్య పరీక్షలు చేసేందుకు వైద్యులు లేకపోవడవంతో సిబ్బంది అందించే సేవల పట్ల రోగులు అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రజలను పట్టి పీడిస్తున్నాయి. ప్రభుత్వాసుపత్రిలో సరియైన వైద్య సేవలు అందకపోవడంతో రోగులు ప్రయివేటు ఆసుపత్రులను ఆశ్రయించక తప్పని పరిస్థితి నెలకొంది. దీంతో రోగులు ఆర్థికంగా ఇబ్బందులకు గురౌతున్నారు. తక్షణమే ప్రభుత్వం వైద్యుల న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించి వైద్యులు చేపట్టిన సమ్మెను విరమించేలా చర్యలు తీసుకోవాలని రోగులు డిమాండ్ చేశారు.

రోగికి వైద్య సేవలందిస్తున్న సిబ్బంది

జిఎస్‌టి తగ్గింపుపై అవగాహన

ప్రజాశక్తి- పెద్దాపురం

స్థానిక ఇండస్ట్రియల్ పార్క్ వద్ద జిఎస్‌టి తగ్గింపుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ పద్మావతి పాల్గొని మాట్లా డారు. ఇప్పటివరకూ 4 జిఎస్‌టి శ్లాబులు ఉండగా రెండింటిని ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఈ తగ్గింపు వల్ల ప్రజలకు చేకూరే ప్రయోజనాలను ఆమె వివరించారు. ఎపిఐఐసి జోనల్ మేనేజర్ రమణారెడ్డి, ఆర్‌డి శ్రీరమణి మాట్లాడారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని మూలస్థాన అగ్రహారం వద్ద 216ఎ జాతీయ రహదారిపై శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... ఊబలంక పరిధిలోని తోకలంక గ్రామానికి చెందిన గుత్తుల విజయరాజు(30) జొన్నాడలోని నర్సరీలో పనులు నిర్వహించుకునే అతని తండ్రి శ్రీనివాస్‌కు శుక్రవారం రాత్రి భోజనం తీసుకెళ్లాడు. అనంతరం అతని ద్విచక్రవాహనంపై ఇంటికి పయనమయ్యాడు. ఈ తరుణంలో గుర్తు తెలియని వాహనం అతన్ని ఢీకొట్టి వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో విజయరాజు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ జి.నరేష్ తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించామని తెలిపారు.

భవనం పైనుంచి పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కొవ్వూరు

ఐ.పంగిడి గ్రామానికి చెందిన రాజుల పార్టీ నాగబాబు(32) భవనం పైనుంచి జారిపడి శనివారం మృతి చెందాడని కొవ్వూరు రూరల్ ఎస్ఐ కె.శ్రీహరిరావు తెలిపారు. నాగబాబు తన ఇంటిపై అంతస్తుపై నిద్రిస్తున్నాడు. అర్ధరాత్రి కాలకృత్యాలు నిమిత్తం లేచి ప్రమాదవశాత్తు భవనంపై నుంచి జారి పడ్డాడు. భవనానికి పిట్టగోడ లేకపోవడంతో నాగబాబు జారిపడినట్లు ఎస్ఐ తెలిపారు. తీవ్ర గాయాలనైన ఆయన్ని కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. మృతునికి భార్య, కుమార్తె ఉన్నారు. ప్రస్తుతం వారు నాగబాబుతో వేరుగా ఉంటున్నారని ఆయన తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేశామన్నారు.

కారును ఢీకొన్న బస్సు

ప్రజాశక్తి - సీతానగరం

రఘుదేవపురం గ్రామ శివారు విశాఖ డెయిరీ సమీపంలో ఆర్‌టిసి బస్సు మితిమీరిన వేగంతో వచ్చి ఒక కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు అదుపు తప్పి రహదారి పక్కన ఉన్న తుప్పల్లోకి దూసుకుపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో ఘటనా ప్రాంతంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం జరుగలేదు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదం జరిగిన తీరుపై దర్యాప్తు చేపట్టారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలో ఒక వ్యక్తి అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం..మండలంలోని దుర్గాడ గ్రామం అంబేద్కర్ వీధికి చెందిన ముర్రే రామకృష్ణ గత కొంతకాలంగా మానసిక వ్యాధితో బాధపడుతున్నాడు. గత నెల 24వ తేదీన ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో బంధువుల ఇళ్లలో పరిసర ప్రాంతాల్లో వెతికినప్పటికీ రామకృష్ణ ఆచూకీ లభించలేదు. దీంతో ఆయన భార్య ముర్రే ఎల్లవతి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

పలువురిపై బైండోవర్ కేసులు

ప్రజాశక్తి-గోకవరం

గోకవరంలో శ్రీ దుర్గా అమ్మవారి రథయాత్ర సందర్భంగా శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా పలువురిని బైండోవర్ చేసినట్టు ఎస్ఐ పవన్‌కుమార్ తెలిపారు. గతంలో రథయాత్రలో సామాన్య ప్రజలకు ఇబ్బంది కలిగించి కేసుల్లో ఉన్నవారిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి అవగాహన కల్పించారు. ఆదివారం జరిగే ఊరేగింపులో పాల్గొనకుండా ఉండాలని ముందస్తు నోటీసును జారీ చేశామని తెలిపారు. వారిని తహశీల్దార్ వద్ద హాజరు పరిచి బైండోవర్ చేశామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

మాంసం విక్రయదారులపై బైండోవర్ కేసు

ప్రజాశక్తి - జగ్గంపేట

పశు మాంస విక్రయాల్లో పాత కేసులు ఉన్న ముగ్గురిపై శనివారం బైండోవర్ కేసు నమోదు చేసినట్లు సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపారు. సత్ప్రవర్తనకై వారిని మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వద్ద ప్రొడ్యూస్ చేసినట్లు వివరించారు. సర్కిల్ పరిధిలో ఎవరైనా అక్రమ జంతు పశు వధ, మాంసం విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

సచివాలయ సిబ్బంది నిరసన

ప్రజాశక్తి - పెద్దాపురం

పని వత్తిడి తగ్గించి నిబంధనల ప్రకారం తమ విధులను రెగ్యులర్ చేయాలని స్థానిక అంబేద్కర్ భవన్ వద్ద సచివాలయాల సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు తమకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కానీ సమయాపాలన లేకుండా తమతో పని చేయిస్తున్నారని అన్నారు. దీంతో తామంతా మానసిక ఒత్తిడికి గురి అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర సేవలైన పింఛన్ల పంపిణీ, ముఖ్యమైన సర్వే ల విషయంలో సమయాన్ని లెక్కచేయక సేవలను అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. సర్వే పేరుతో పలు అంశాలపై పలుమార్లు ఇంటింటికి వెళ్లి సర్వేలు నిర్వహించడం ఇబ్బందికరంగా ఉందన్నారు. ఈనెల 10 నుంచి తమ విధులకు మూకుమ్మడి సెలవులు పెట్టి నిరసన తెలపనున్నట్లు సిబ్బంది తెలిపారు.

ఎపిపి పరీక్షా కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - కాకినాడ

ఎపి రాష్ట్ర స్థాయి పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో ఆదివారం జెఎన్‌టియుకెలో నిర్వహించే ఎపిపి పోస్టుల నియామకానికి సంబంధించిన రాత పరీక్ష ఏర్పాట్లను ఎస్‌పి బిందుమాధవ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్ష హాళ్లలో, బయట పరిసర ప్రాంతాలలో సీసీ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అభ్యర్థులందరూ సమయపాలన పాటించి, తమ హాల్ టికెట్లు, గుర్తింపు కార్డులతో పరీక్ష కేంద్రాలకు హాజరు కావాలని ఈ పరిశీలన కార్యక్రమంలో ఎఎస్‌పిలు పాటిల్ దేవరాజ్ మనీష్, ఎవి.సుబ్బరాజు, జిల్లా స్పెషల్ బ్రాంచ్ డిఎస్‌పి కెవి. సత్యనారాయణ, సిఐ బి.పెద్దిరాజు పాల్గొన్నారు.

ప్రచార ఆర్భాటంగా జిఎస్‌టి 2.0

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఎస్‌టి 2.0 ప్రచార ఆర్భాటానికే పరిమితమైంది. ఉన్నతాధికారుల ఆదేశాలతో అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది ఈ ప్రచారంలో భాగస్వాములవడం విమర్శలకు దారి తీస్తోంది. ప్రజలకు ఒరిగిందేమీ లేకపోయినా పాలకుల మెప్పుకోసమే పని చేస్తున్నారనే విమర్శలు పెద్దఎత్తున వినిపిస్తున్నాయి. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత జిఎస్‌టి బాదుడుకు తెరలేపిన విషయం విధితమే. పప్పులు, నూనెలు, వ్యవసాయ పనిముట్లు అనే తేడా లేకుండా కొన్నేళ్లుగా అన్ని రకాల వస్తువుల పైనా జిఎస్‌టి పేరుతో వసూలు చేశారు. జిఎస్‌టితో సామాన్యుల గోళ్లూడపీకిన బిజెపి ప్రభుత్వం ఎట్టకేలకు కాయ కల్ప చికిత్స చేపట్టింది. ఈ నేపథ్యంలో జిఎస్‌టి 2.0ను తెరపైకి తెచ్చింది. శ్లాబుల్లో స్వల్ప మార్పులు తీసుకొచ్చి ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ ప్రయత్నం ఆశించిన స్థాయిలో ఫలితాన్ని ఇవ్వకపోవడాన్ని జీర్ణించుకోలేకపోతోంది. ఈ పన్నుల తగ్గింపు అంటూ అధికారులు చేస్తున్న ప్రచారానికి, మార్కెట్‌లో నిత్యావసరాల ధరలకు పొంతన లేకపోవడంతో ప్రజలు పెదవి విరుస్తున్నారు. వ్యాపార సంస్థలు, వ్యాపారులు పన్నుల్లో తేడాలను అక్రమంగా సొమ్ము చేసుకోకుండా జిఎస్‌టి కౌన్సిల్ పరిధిలో నేషనల్ యాంటీ ప్రాఫిటీరింగ్ అథారిటీ (ఎన్ఎఎ) పని చేస్తుంది. ఈ సంస్థ నిబంధనలు ఉల్లంఘించిన వారికి అవసరమైతే జరిమానాలు విధించాలి. కాని ఈ అధారిటీ ప్రభావం జిల్లాలో ఎక్కడా కన్పించడంలేదు. మరోవైపు వాణిజ్య పన్నుల శాఖ అధికారులు సైతం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రతి వస్తువుపై పాత ధరలు కొత్త ధరలు ముద్రించాల్సి ఉన్నప్పటికీ ఆ దిశగా ఆచరణలో అమలుకు నోచుకోవటం లేదు. ఫలితంగా సూపర్ జిఎస్‌టి పేదల జీవనాన్ని మెరుపర్చలేకపోతోంది.

ఆటో కార్మికులు శాంతించేనా??

ఉచిత బస్సుతో ఉపాధి కోల్పోయిన ఆటో కార్మికులను ఆదుకుంటామని సిఎం చంద్రబాబు తెలిపారు. ఈ మేరకు శనివారం నుంచి 'ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకంలో భాగంగా ఆటో, క్యాబ్ డ్రైవర్ల ఖాతాలకు రూ.15వేలు చొప్పున జమేసింది. దీనిపై ఆటో కార్మికులు సంతోషంగా లేరు. పాలక పార్టీలకు చెందిన కార్మికులు సైతం ప్రభుత్వ నిర్ణయంపై సుముఖంగా లేదు. ఏడాదికి ఒక్కసారి రూ.15వేలు ఏస్తే ఏడాదంతా కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలని వారు ప్రశ్నిస్తున్నారు. దీనికి సర్కారు వద్ద సమాధానం లేదు. ఉపాధికి ఎసరు పెట్టి ఎంగిలి మెతుకులు విదిల్చారంటూ ఆటో వాలాలు వాపోతున్నారు. ప్రభుత్వం అందించే ఉచిత సర్వీసులకు తాము వ్యతిరేకం కాదని తమకు ఉపాధినైనా కల్పించాలని లేదా ఆర్‌టిసిలో ఉద్యోగాలైనా కల్పించాలని వారు కోరుతున్నారు. ఇప్పటికే ఆటోవాలాలు ఉపాధిని కోల్పోయి రోడ్డెక్కారు. ప్రభుత్వం అందించిన సాయంతో శాంతంగా ఉంటారో... లేదా ఉపాధి కోసం మళ్లీ ఉద్యమిస్తారో చూడాలి.

చుట్టుముడుతున్న సీజనల్ వ్యాధులు

జిల్లా ప్రజలను సీజనల్ వ్యాధులు చుట్టుముట్టడంతో ఆనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. గడిచిన రెండు వారాలుగా చలి తీవ్రత పెరిగింది. ఈ నేపథ్యంలో శ్వాసకోస వ్యాధి గ్రస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జ్వర పీడితుల సంఖ్య క్రమ క్రమంగా పెరగటంతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఓపిల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సౌకర్యాలు నేతి బీర చందంగా మారాయి. బ్లడ్ టెస్ట్‌లు మొదలుకొని వివిధ రకాల పరక్షలు, మందులు ప్రభుత్వ ఆస్పత్రుల్లో లభించడంలేదు. అత్యధిక మందిని జిల్లాలో ప్రధాన ఆస్పత్రులైన రాజమహేంద్రవరం, కాకినాడకు రిఫర్ చేస్తున్నారు. దీంతో రోగులు వెనకడుగు వేస్తున్నారు. తప్పని సరి పరిస్థితులలో తమ గ్రామాల్లోనే ఆర్ఎంపిలు, ఇతర ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నిత్యావసరాలు పైపైకి

ఓవైపు కూరగాయల ధరలు, మరో వైపు నిత్యావసర సరుకుల ధరలు కొనుగోలు దారులకు చుక్కలు చూపిస్తున్నాయి. కార్తీక మాసం రాకముందే ధరలు పెరగటం ఆందోళన కల్గిస్తోంది. బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు కొనుగోలు చేయలేక అవస్థలు పడుతున్నారు. రైతు బజార్లలో కూరగాయల నాణ్యత లేమి వెంటాడుతోంది. దీనిపై దృష్టి సారించాల్సిన అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టడంలేదు. కూరగాయాలు కేజీ కొనుగోలు చేయాలంటే ఏరకమైనా రూ.50పై మాటే. రైతు బజార్లలో క్వాలిటీ కూరగాయలు ముందుగానే హోటళ్లకు తరలిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. దీన్ని కట్టడి చేయడంలో అధికారుల చొరవ లోపించింది. మరో వైపు బియ్యం ధరలు ఇప్పటికే పెరిగి ప్రజలకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. ఆదాయానికి మించి నిత్యావసర సరుకులు ధరలు విపరీతంగా పెరగడం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది.

సురక్షితమైన వాతావరణంలో దీపావళి

ప్రజాశక్తి - కాకినాడ

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జెసి రాహుల్‌మీనా

దీపావళి పండుగను సురక్షితమైన వాతావరణంలో జరుపుకునేలా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో దీపావళి పండుగపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గత నెలలలో జరిగిన వినాయక చవితి, దసరా పండుగలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సజావుగా నిర్వహించామని, ఇందుకు వివిధ ప్రభుత్వ శాఖలు సమన్వయంతో చేపట్టిన చర్యలేనని ఆయన గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో ఈ నెల 20న జరుపుకోనున్న దీపావళి పండుగకు ఏర్పాట్లు చేయాలన్నారు. దీపావళి పండుగ సందర్భంగా ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక పోస్టర్‌ను రూపొందించి బాణాసంచా షాపుల వద్ద ప్రదర్శించాలని ఆయన అగ్నిమాపక అధికారులను ఆదేశించారు. అనుమతి లేకుండా ఎవరూ బాణాసంచా తయారీ, నిల్వ కేంద్రాలు నిర్వహించకుండా రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక శాఖలు నిశితమైన నిఘా, ఉమ్మడి తనిఖీలు నిర్వహించాలన్నారు. అలాగే అనుమతులు పొందిన కేంద్రాలు అన్ని ప్రామాణిక జాగ్రత్తలు తప్పని సరిగా పాటించేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ నెల 15 లోపు బహిరంగ ప్రదేశాలను గుర్తించి, తాత్కాలిక అనుమతులు జారీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఒ జె.వెంకటరావు, అగ్నిమాపక అధికారి పివి.రాజేష్, డిపిఒ వి.రవికుమార్, ఎంహెచ్ఒ డాక్టర్ పృథ్వీచరణ్, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అండతోనే తప్పించుకునే యత్నం

ప్రజాశక్తి - కాకినాడ

పోలీసుల అండతోనే కేసు నుంచి తప్పించుకునే ప్రయత్నం నిందితురాలు భారతి చేస్తోందని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్.రమణి, జిల్లా అధ్యక్షురాలు జి.భూలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో విమర్శంచారు. వ్యభిచార గృహం నిర్వాహకురాలుగా పట్టుబడ్డ భారతి, సహాయకులు ఇటీవల అరెస్ట్ అయ్యారని అన్నారు. కేసు నుంచి తప్పించుకునేందుకు స్థానిక పోలీసులను ఉపయోగించుకునే ప్రయత్నం జరుగుతుందన్నారు. బాధితురాలికి అండగా ఉండాల్సిన పోలీసులు నిందితులకు కాపు కాయడం దుర్మార్గమని విమర్శించారు. బాధితురాలికి హైకోర్టు ద్వారా లెటర్ పంపించి లెటర్‌లో సెప్టెంబర్ 13 ఉండగా సెప్టెంబర్ 20వ తేదీన సంతకం పెట్టించుకుని అందజేయడం అంటే బాధితురాలు తిరిగి కోర్టును ఆశ్రయించే సమయం ఇవ్వకుండా చేయడమేనన్నారు. మొదట నుంచి ఈ కేసులో స్థానిక పోలీసులు నిందితురాలు భారతితో చేయి కలిపి నిర్వహణలో భాగస్వాములయ్యారని ఆరోపించారు. జిల్లాలో నడుస్తున్న వ్యభిచార గృహాలను ఎలా ధ్వంసం చేస్తారని ప్రశ్నించారు. ఈ విషయంలో ఎస్‌పి ప్రత్యేక శ్రద్ధ పెట్టి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితురాలకు న్యాయం చేయాలని కోరారు. బాధితరాలకు న్యాయం జరగకుంటే మహిళా సంఘాల ఐక్య వేదిక ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు.

రీజెన్సీ కార్మికులకు 29 ఎకరాలు ఇవ్వాలి

ప్రజాశక్తి - యానాం

రీజెన్సీ ఫ్యాక్టరీ కార్మికులకు యాజమాన్యం 29 ఎకరాలను ఇవ్వాలని రీజెన్సీ సిరామిక్స్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ సహాయ కార్యదర్శి జివి.సూర్యనారాయణవర్మ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఫ్యాక్టరీ దుర్ఘటన అనంతరం యాజమాన్యంతో 2012 మార్చినెలలో ఒప్పందంలో ప్రభుత్వం సైతం భాగస్వామిగా ఉందని అన్నారు. దానిలో 29 ఎకరాలను కార్మికులకు ఇవ్వాలని ఒప్పందం ఉందన్నారు. ఆ ఒప్పందం ప్రకారం 2020 కల్లా సంబంధిత భూమిని నివేశనాస్థలాలుగా కార్మికులకు అప్పగించాల్సివుందని అన్నారు. 29 ఎకరాలను కేటాయించడం ద్వారా 665 మందికి ఆ భూమిని పంపిణీ చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు.

ఎస్‌సి లబ్ధిదారులకు రూ.1.29 కోట్ల మంజూరు

ప్రజాశక్తి - యానాం

యానాం నియోజకవర్గ పరిధిలో ఎస్‌సి లబ్ధిదారుల గృహ నిర్మాణాలకు పిఎం ఆవాసాయోజన పథకం ద్వారా రూ.కోటి 29 లక్షల 60 వేలు మంజూరు అయ్యాయని ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ పరిధిలో 81 మంది ఎస్‌సి లబ్దిదారులకు బిఎల్‌సి కాంపోనెంట్ పిఎం ఆవాసాయోజన (అర్బన్) 20 స్కీమ్ ద్వారా అడ్మినిస్ట్రేటివ్ అప్రూవల్ పొందినవారికి సెంట్రల్ వాటా రూ.90 వేలు. స్టేట్ వాటా రూ. లక్షా 60 వేలు, మొత్తం ఒక్కొక్కరికి రూ.2.50 లక్షలు ఇవ్వనున్నారని తెలిపారు. మొదటి విడతగా ఒక్కోక్కరికి రూ.1.29 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. ఎస్‌సి సంక్షేమానికి విఘాతంగా మారిన జిఒ నెంబరు 5పై ఇటీవల చేసిన పోరాటం ఫలితంగా ఈ సాయం వచ్చిందన్నారు.

స్త్రీ నిధి అవకతవకలపై ఎపిఎం విచారణ

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని పండ్రవాడ మహిళా సంఘాల స్త్రీ నిధిలో జరిగిన అవకతవకలపై శనివారం ఎపిఎం విచారణ చేపట్టారు. స్త్రీ నిధిలో ఒక నెల సొమ్మును యానిమేటర్ కొప్పిశెట్టి రామతులసి అధికంగా కట్టించుకున్నట్లు ఒక సంఘానికి చెందిన మహిళా పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఎపిఎం సిహెచ్.జగదీశ్వరి గ్రామంలో సంఘాల సభ్యులను కలిసి విచారించారు. యానిమేటర్ లక్షల్లోనే అవకతవకలకు పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. తదుపరి చర్యల నిమిత్తం నివేదికను ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు ఎపిఎం జగదీశ్వరి తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - సామర్లకోట

ఎడ్యుకేషన్ వాలంటీర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఇఒ పి.పుల్లయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఎస్.కొత్తూరు, పెద్దపులి చెరువు పరిసర ప్రాంతాల్లో నివాసముంటున్న బుడ బుక్కల (ఎస్‌టి) నిరక్షరాస్యులకు తరగతులు నిర్వహించేందుకు వాలంటీర్లను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. వలస కుటుంబాల పిల్లల సామర్థ్యాలను పెంపొందించి వారిని సాధారణ పాఠశాలల్లో చేర్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. డిగ్రీతో పాటు బి.ఇడ్ లేదా ఇంటర్‌తో పాటు డి.ఇడ్ అర్హత, అనుభవం గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఈ నెల 8వ తేదీ లోగా బయోడేటాతో పాటు సర్టిఫికెట్లు, దరఖాస్తులను సమర్పించాలన్నారు. ఎంపికైన వాలంటీర్‌కు నెలకు రూ.10 వేలు గౌరవ వేతనం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - జగ్గంపేట

బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ ఈ నెల 6న నిర్వహిస్తున్న చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని ఎపి రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని రామవరం శివారు రంగవల్లి నగర్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగవల్లి నగర్‌లో నివసిస్తున్న షెడ్యూల్ కులాల వారిపై రామవరం గ్రామానికి చెందిన కొందరు దాడి చేశారన్నారు. వారిని అరెస్టు చేసి, కేసు నమోదు చేసి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సోమరాజు, శ్రీను, శివ, శ్రీరామ్, లక్ష్మీ, చంద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల వద్ద అన్నదానం

ప్రజాశక్తి - యంత్రాంగం

గండేపల్లి స్థానిక జాతీయ రహదారిలోని వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద శనివారం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతీ నెల మొదటి శనివారం అన్నదానం కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం నిర్వహించిన అన్నదానం కార్యక్రమానికి అల్లాడి వెంకన్న ఆర్థిక సాయం అందించారని తెలిపారు. **తాళ్లరేవు** స్థానిక పంచాయతీ శ్రీరంగనాయకపురం గ్రామంలో శరన్నవరాత్రి వేడుకల ముగింపు సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు. **సామర్లకోట** స్థానిక మట్టపల్లి వారి వీధిలోలోని సత్తెమ్మ అమ్మవారి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కౌన్సిలర్ ఆవాల లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శెట్టిబత్తుల దుర్గారావు, ఆలయ కమిటీ నాయకులు పాల్గొన్నారు. పనసపాడు జంక్షన్ పంచాక్షరి అమ్మ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త అనసూరి రమణ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

లింకు దస్తావేజులు పోయినవి

నా క్లయింటు అయిన మాకే నరసింహమూర్తి, S/o. ముత్యాలు, డో.నెం. 4-83, చల్లపల్లి గ్రామము, ఉప్పలగుప్తం మండలం, డా|| బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా గారు నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,
నా క్లయింటు ఆస్తి అనగా ది. 23-01-1999 సం||ము తేదీన కాకినాడ సబ్ రిజిష్టర్ ఆఫీసులో చేరిన నా క్లయింటు చల్లపల్లి గ్రామము, ఉప్పలగుప్తం మండలం కాపురస్తులు కాకినాడ జగన్నాధపురం చిన్నం వీర వెంకట ప్రతాప్‌రెడ్డి, భార్య శ్రీమతి చిన్నం పార్వతి అనురాధ గార్ల వల్ల క్రయం పొంది దఖలు పడిన సర్వే నెం. 65/2, 66/3, 4, 5 మరియు 68/1ర్లు బాపతు య. 1.60 ట్లు భూమి నెం. 36/84రుగా లేఅవుటు ప్లాటు నెం. 52రు, దాఖలా 311 చ||గ|| లేక 260.03 చ||మీ|| దస్తావేజు నెం. 384/1999 కి లింకు డాక్యుమెంట్లు 2368/1985, 912/1998 పడిపోయినవి. నా క్లయింటు జిరాక్స్ నిమిత్తం నా క్లయింటు వలసపాకల గ్రామము నుండి సర్పవరం జంక్షన్ వచ్చేసరికి ది. 11-9-2025న పడిపోయినవి. ఎంత వెతికిన దొరకలేదు. కావున ఎవరికైన దొరికిన ఎడల నా క్లయింటుకు గాని, ఈక్రింది అడ్రసుకు గాని తెలియజేయగలరు. ఈ ఆస్తిపై ఎటువంటి తనఖాలు గాని, బ్యాంకు లోన్లు గాని లేవు.

దండంగి రామారావు, అడ్వకేటు
తిమ్మాపురం, సెల్: 9912619911

పత్రికా ప్రకటన

కీ||శే|| **మాకే దుర్గారావు** (లేటు)

డా|| బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఉప్పలగుప్తం మండలం, ఉప్పలగుప్తం గ్రామపంచాయతి, మధుర పేట, డో.నెం. 6-98 కాపురస్తులు మాకే అమ్మాజీ, W/o. దుర్గారావు గారి భార్య ఇచ్చిన పత్రికా ప్రకటన.
నా భర్త **మాకే దుర్గారావు** గారు ఉప్పలగుప్తం పంచాయతీ, మధుర పేట గ్రామంలో మా ఇంటి వద్ద 05-4-1989 సం||రంలో మరణించారు. వీరి మరణం ఉప్పలగుప్తం గ్రామపంచాయతీ నందు నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.

ఇట్లు: మాకే అమ్మాజీ, W/o. దుర్గారావు (లేటు)
డో.నెం. 6-98, ఉప్పలగుప్తం పంచాయతీ,
మధురపేట గ్రామం, ఉప్పలగుప్తం మండలం
సెల్: 9908361327

పత్రికా ప్రకటన

కీ||శే|| **యాళ్ళ చింతాలు** (లేటు)

డా|| బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఉప్పలగుప్తం మండలం, భీమనపల్లి గ్రామపంచాయతి, వడ్డి చెరువు, డో.నెం. 8-4 కాపురస్తులు యాళ్ళ చింతాలు, S/o. వెంకన్న గారి కుమారుడు యాళ్ళ సత్యనారాయణ ఇచ్చిన పత్రికా ప్రకటన.
నా తండ్రి **యాళ్ళ చింతాలు** గారు భీమనపల్లి పంచాయతీ, వడ్డి చెరువు గ్రామంలో మా ఇంటి వద్ద 10-9-1995 సం||రంలో మరణించారు. వీరి మరణం భీమనపల్లి గ్రామపంచాయతీ నందు నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.

ఇట్లు: యాళ్ళ సత్యనారాయణ
S/o. చింతాలు (లేటు), డో.నెం. 8-4,
భీమనపల్లి, వడ్డి చెరువు గ్రామం, ఉప్పలగుప్తం మండలం
సెల్: 9502312685

CHANGE OF NAME

I **SUBHASH CHANDRA JAYANTH VELUGUBANTI, S/o Velugubanti Satyanarayana,** resident of D.No. 12-16-27/2A, 1st Street, Gandhi Nagar, Nidadavole, E.G.District, A.P.-534301, have changed the name of my minor son (aged 3 Years) **MOHIT PRABHAV VELUGUBANTI (Old Name)** to **TIRTHESHA VELUGUBANTI (New Name).** He shall hereafter be known as **TIRTHESHA VELUGUBANTI (New Name).** It is certified that I have complied with other legal requirements in this connection.

మహారాజశ్రీ 3వ అదనపు జిల్లా జడ్జి, కాకినాడ వారి కోర్టులో
ARB E.P. 633 of 2024 in ARBITRATION CASE No.563 of 2013
Between:
M/s. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్) తరపున సీనియర్ బిజినెస్ మేనేజర్ మరియు పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ వెంకట రమణ కె, శ్రీ బాల ఈఎన్‌టి హాస్పిటల్ ఎదురుగా, దంటు వారి వీధి, కాకినాడ జె.సి.జె.సి. లిమిట్స్ ...డి.హెచ్.ఆర్
మరియు
1. **చమ్మంగి దుర్గ, భర్త:** సత్య ప్రసాద్, వయస్సు: 40 సం||రా||లు, వ్యాపారం, డోర్ నెం.51-4-15, సక్కా వారి వీధి, జగన్నాయక్‌పూర్, కాకినాడ జె.సి.జె.సి. లిమిట్స్
2. **బొడ్డు వీరబాబు, తండ్రి:** అప్పారావు, వయస్సు: 47 సం||రం||లు, వ్యాపారం, డోర్.నెం.: ఎల్.284, వార్డ్ నెం.4, కొవ్వూరు, కాకినాడ జిల్లా-533016 కాకినాడ జె.సి.జె.సి.లిమిట్స్ ...జె.డి.ఆర్స్
పై నెంబరు గల ఆర్బిట్రేషన్ అవార్డ్ తాలూకు సొమ్మును వసూలు ఇప్పించవలసిందిగా కోరుతూ డి.హెచ్.ఆర్. దాఖలు చేసిన ఇ.పి.లో 2వ జె.డి.ఆర్/ప్రతివాదికి మహారాజశ్రీ పైన తెలిపిన కోర్టు వారు పలుమార్లు 0.21 Rule 37 C.P.C ప్రకారం నోటీసులు పంపినప్పటికి సదరు 2వ జె.డి.ఆర్. తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు ఇ.పి. ది. **06-10-2025** తేదీన వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై తేదీన పైన తెలిపిన కోర్టులో ఉదయం 10.30 ని||లకు హాజరై ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని ఎడల పై ఇ.పి. తమ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
పుట్రేవ్ అజేయ్‌కుమార్,
కడలి దుర్గార్జున్, పిల్లి రేవతిదేవి, అడ్వకేట్స్,
కాకినాడ మహమ్మద్ ఆలీ వీధి, గాంధీనగర్,
ది.03-10-2025 కాకినాడ. సెల్: 94944 85234

In the Court of the V Additional Junior Civil Judge at Kakinada
O.S. No. 798/2024
Between:
Canara Bank (Previously Syndicate Bank) Temple Street, Main Branch & Authorized Officer, Kakinada, Rep. by its Senior Manager, Karri Viswakala ...*Plaintiff*
AND
M/s. Devi Auto Agencies, Rep. by its Proprietor, Mullu Pavan Kumar and another ...*Defendants*
To:
Defendants:
D-1: M/s. Devi Auto Agencies, Rep. by its Proprietor Mullu Pavan Kumar, S/o. Venkateswara Rao, Business, D.No. 19-4-3, Bank peta, Opp. HP Petrol Bunk, Cinema Road, Kakinada - 533001.
D-2: Pedapudi Satyanarayana, S/o. Appa Rao, Business, D.No. 19-4-102, Cinema Road, Bank Peta, Kakinada 533001.
పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. **13-10-2025వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం|| 10.30 ని||లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ద్వారా హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వేగుళ్ళ వెంకట రమణమూర్తి
అడ్వకేట్, గాంధీనగర్
కాకినాడ, సెల్: 9866033899

ప్రకటన
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో: పిఠాపురం
ఇ.పి. నెం.69/2019, ఒ.ఎస్.నెం.246/2015
మధ్యన:
కొంజర్ల కొండబాబు ...పిటీషనర్/3rd పార్టీ
మరియు
గింజాల రాజు మరియు ఇతరులు ...రెస్పాండెంట్
రెస్పాండెంట్ నెం-2/JDr:
2: పసుపులేటి అనిల్ అనే అనీల్‌కుమార్ అనే అప్పారావు, తండ్రి: ఆదినారాయణ, వయస్సు 36 సం||లు, హిందూ, వ్యాపారం, డో.నెం.5-15, బిసి కాలనీ, గంగాలమ్మ గుడి దగ్గర, వలసపాకల, కాకినాడ రూరల్ మండలం.
పై నెంబరు వ్యాజ్యంలో 2వ రెస్పాండెంటు అయిన మీకు, మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ఎన్నిమార్లు నోటీసులు జారీ చేసినా నోటీసు అమలు కాకుండా తప్పించుకొనుచున్నారు. అందువలన మీరు స్వయముగా గాని లేదా న్యాయవాదుల ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట **ది.10-10-2025వ సం||రం తేదీన ఉదయం 10.30 ని||లకు** హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును. కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము తెలియజేయడమైనది.
వాయిదా: 10-10-2025
జి.డి.ప్రసన్నకుమార్, అడ్వకేట్
పిఠాపురం, సెల్: 9395389211

ప్రకటన
మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
H.M.O.P. 134/2024
Between:
చోడిశెట్టి (గెద్దమూరి) కృష్ణవేణి -పిటీషనర్
మరియు
చోడిశెట్టి శ్రీనివాసు -రెస్పాండెంటు
To:
చోడిశెట్టి శ్రీనివాసు, S/o. లేటు సత్యనారాయణ, 40 సం||లు, డో.నెం. 70-2-90, ఆకులవారి వీధి, రమణయ్యపేట, సర్పవరం జంక్షన్, కాకినాడ రూరల్ -రెస్పాండెంటు
పై నెంబరు కేసులో శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం పిటిషనర్ ఎన్నిమార్లు నోటీసు బేటాలు కట్టినను మీరు అందుకోకుండా తిప్పివేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ నోటీసు పూర్వకముగా తెలియజేయునది ఏమనగా, మీరు స్వయంగా గాని, న్యాయవాది కృతముగా గాని **ది. 16-10-2025వ తేదీన పైన తెలిపిన శ్రీ కోర్టు వారి ఎదుట ఉదయం గం|| 10.30 ని||లకు** హాజరుగా ఉండవలయును. అట్లు కాని ఎడల దావాను మీ పరోక్షమున తీర్మానించెదరని రూఢీగా నమ్మవలయును.
కొత్తకోట సత్య సూర్యనారాయణ
అడ్వకేట్, పిఠాపురం

ప్రకటన
మహారాజశ్రీ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, పిఠాపురం
O.S. 68/2024
Between:
Yenuganti Venkateswara Rao ...*Plaintiff*
AND
D-1: Bejawada Atchutam & Others
D-2: Adapa Bangaram, W/o Nagu, age 25 years, House wife, P.Rayavaram, Pithapuram Mandal
D-3: Bejawada Yesodha, D/o. Bejawada Satyanarayana, age 16 years, P.Rayavaram, Pithapuram Mandal (3rd defendant beeing mother represented by guardian her mother B.Atchutam) ...*Defendants*
పై నంబరు దావాలో 2, 3 ప్రతివాదులుకి ఎన్నిమార్లు సమన్లు చేసినను 2, 3 ప్రతివాదులు తీసుకొనుటకు నిరాకరించినందున శ్రీ కోర్టు వారు I.A. 432/2025 లో ఆర్డర్స్ ప్రకారం పై 2, 3 ప్రతివాదులకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా, పై నంబరు దావాలో 2, 3 ప్రతివాదులు హాజరు నిమిత్తం ది. 07-10-2025 కలదని, కావున ఆక్షేపణలు ఉన్నచో ప్లీడరు ద్వారా గానీ, స్వయంగా గాని పై కోర్టులో వాయిదా తేదీ అయిన **07-10-2025వ తేదీన ఉదయం 10.30** నుండి హాజరు కావలెను అని ఇందుమూలంగా మీకు తెలియజేయడం అయినది. లేనిచో శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తదుపరి చర్యలు తీసుకొనబడును అని రూఢిగా నమ్మవలెను.
వాయిదా తేదీ: 07-10-2025
ఎ.వి.రామారావు
పిఠాపురం Advocate for Plaintiff
ది.04-10-2025 పిఠాపురం

In the Court of the V Additional Junior Civil Judge at Kakinada
O.S. No. 831/2024
Between:
Canara Bank (Previously Syndicate Bank) Dairy Farm Centre Branch, Kakinada, Rep. by its Senior Branch Manager & its authorized attorney, Akondi Kanakeswarudu ...*Plaintiff*
AND
Kuramdasu Anand and another ...*Defendants*
To:
Defendants:
D-1: Kuramdasu Anand, S/o. K.Appa Rao, Proprietor of Sri Vishnu Priya Kirana & General Stores, R/o. D.no. 1-422/1, Rayudupalem, Kakinada - 533005.
D-2: Avala Murthy, S/o. Appa Rao, R/o. D.No. 1-422/1, Near Kamala Convent, SRMT Colony, Rayudupalem, Kakinada.
పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. **13-10-2025వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం|| 10.30 ని||లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ద్వారా హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వేగుళ్ళ వెంకట రమణమూర్తి
అడ్వకేట్, గాంధీనగర్
కాకినాడ, సెల్: 9866033899

మహారాజశ్రీ రాజమహేంద్రవరం గౌరవనీయులైన ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
యస్.ఓ.పి. నెం. 6/2025
పార్టీలు:
భమిడి కామేశ్వరరావు ...పిటీషనరు
మరియు
భమిడి వెంకట రత్నం మరియు వగైరాలు ...రెస్పాండెట్లు
1) భమిడి వెంకట రత్నం, (తండ్రి) (లేటు) భమిడి మేద దక్షిణామూర్తి, డోరు నెం.2-65 రు, ముంగండ, పి.గన్నవరం మండలం.
2) భమిడి సుబ్బారావు, (తండ్రి) (లేటు) భమిడి మేద దక్షిణామూర్తి, డోరు నెం.2-65 రు, ముంగండ, పి.గన్నవరం మండలం.
3) గుడిమెట్ల హైమావతి, (తండ్రి) (లేటు) భమిడి మేద దక్షిణామూర్తి, (భర్త) (లేటు) గుడిమెట్ల సూర్యనారాయణ, డోరు నెం. 2-65 రు, ముంగండ, పి.గన్నవరం మండలం.
పై పిటీషనరు రెస్పాండెంట్లు పై వారి తండ్రి గారు భమిడి మేద దక్షిణామూర్తి మరణించినందున పిటీషనరు అయిన భమిడి కామేశ్వరరావును వారసుడిగా డిక్లేర్ చేయమని దాఖలు చేసిన పిటీషను పై కోర్టులో ది. 22-10-2025వ తేదీ కు వాయిదా అయి వున్నది. కావున పై పిటీషనులో ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల పై కోర్టు ఎదుట **ది. 22-10-2025వ తేదీ ఉదయం గం|| 10-30 ని||లకు** స్వయముగా గాని, ప్లీడర్ గారి ద్వారా గాని హాజరై తమ అభ్యంతరములు తెలియపర్చు కోగలరు. లేని యెడల పై పిటీషను పిటీషనరు తరపున నిర్ధారింపబడును.
జె.బి.యస్.బాపూజీ, అడ్వకేట్,
డోర్ నెం.23-16-39/3, ఫ్లాటు నెం.102
అమరావతి రెసిడెన్సీ, హరిపురం,
రాజమహేంద్రవరం రాజమహేంద్రవరం
ది.24-9-2025 సెల్:9866472266

మహారాజశ్రీ 7వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 80/2025
Between:
1. Danam Sadhana
2. Danam Karthikeya Chandra sekhar
3. Danam Jishnav Chowdari
(Plaintiffs 2 and 3 are being minors Represented by their mother / narural Guardian) ...*Plaintiff*
AND
1. District Registrar of Births and Deaths, Alluri Seetha Rama Raju District.
2. The Thasildar, Alluri Seetha Rama Raju District.
3. The Collector, Alluri Seetha Rama Raju District.
4. Dy.Director (A/cs), CRPF, New Delhi, Plot No. 14, PSP-2, Sector-23, Rohini New Delhi.
...*Defendants*
పై నెంబరు దావాలో భార్య భర్తలు అయిన శ్రీ దానం శివరామకృష్ణ, దానం సాధన లకు 1) దానం కార్తికేయ చంద్రశేఖర్, 2) దానం జిష్ణవ్ చౌదరి అను ఇద్దరు పిల్లలు ఉండి ఉన్నారు. దానం శివరామకృష్ణ CRPF ఉద్యోగిగా పని చేస్తున్నారు. తన సెలవులు అనంతరం తూ||గో||జిల్లా నెల్లిపూడి గ్రామం గంగవరం మండలం, ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లా తన స్వగ్రామంనకు వచ్చి తిరిగి తన ఉద్యోగం నిమిత్తం బయలుదేరి వెళుతూ దిమాపూర్ రైల్వేస్టేషన్‌లో దిగి 20-5-2017వ తేదీన ఇంపాల్ వెళ్ళుటకు ఒక ప్రైవేట్ వాహనము ఎక్కి ఉన్నాడు. దర్మిలా అప్పటినుండి కనబడుటలేదు మరియు అతని సెల్‌ఫోన్ కూడా పనిచేయడం లేదు. ఈ విషయం దానం సాధన ఇంపాల్ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు రిజిస్టర్ (FIR) చేసుకొని యున్నారు. అప్పటినుండి ఎంత వెతికిన కనిపించలేదు. అతని ఆచూకీ తెలియలేదు. కనుక శ్రీ దానం శివరామకృష్ణ మిస్సింగ్‌ను డెత్‌గా డిక్లేరు చేయమని పై కోర్టు వారి ఎదుట దావా దాఖలు చేసుకొనియున్నారు. కావున సదరు **దావా 10-11-2025వ తేదీన ఉదయం గం|| 10.30 ని||లకు వాయిదా కలదు.** కావున దానం శివరామకృష్ణ కనపడకపోవడంపై గంగవరం మరియు తూ||గో||జిల్లా రాజమండ్రి పరిసర ప్రాంత ప్రజలకు ఎవరికైన అభ్యంతరములు ఉన్న ఎడల మీరు గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని కోర్టు వారి ముందు హాజరై మీ అభ్యంతరములను తెలియపర్చవలెసిందిగా యావన్మందికి తెలియజేయడమైనది. లేని ఎడల సదరు దావా పై కోర్టు వారు చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకొందురు.
బి.వి.సుభద్ర, అడ్వకేట్
రాజమండ్రి ఆర్యాపురం, రాజమండ్రి
04-10-25 సెల్: 9849638630